# ప్రశంస

ఎప్పుడూ మనకింది ఉద్యోగుల్ని తిట్టడమే తప్ప, అవసరమైనప్పుడు కూడా వాళ్ళని మెచ్చుకోలేని 'మాటల పిసినారులం' మనం !

రోజంతా కష్టపడే ఉద్యోగి తన బడలికనీ, శారీరక శ్రమనీ 'గుడ్' అన్న చిన్న ప్రశంసతో మరిచిపోతాడు !

వంద తిట్లు చేయించలేని పనిని ఒక్క చిన్న ప్రశంస చేయిస్తుంది !

ఉద్యోగులకీ, పిల్లలకీ అప్పుడప్పుడూ ప్రశంస అనే 'టానిక్' ఇవ్వకపోతే వాళ్ళు బొత్తిగా నిస్సత్తువుగా తయారవుతారు !

మరో విషయం.....

మనకింది వాళ్ళని మనం మెచ్చుకుంటే అది ప్రశంస అవుతుంది ! అదే ప్రశంసని మనం మన పై అధికార్ల దగ్గరో... పెద్దవాళ్ళ దగ్గరో పదే పదే ప్రయోగిస్తే అది 'కాకా' అవుతుంది!

ఈ చిన్నతేడాని గమనించకపోతే మరీ ప్రమాదం !



16-11-1994